నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
22 గురువారం ఆగస్టు 2024 పేజీలు 08

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని ఎవరూ ఆపలేరు

### సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం - పల్లెకొండు సంపత్ కుమార్

కడప సిటి మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ తలపెట్టిన బంద్ కు జై భీమ్ మాల మహాసేన సంపూర్ణ మద్దత్తు ప్రకటించింది ఈ సందర్భంగా జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకోండు సంపత్ కుమార్ ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశం లో తెలిపారు బంద్ ను నిర్వీర్యం చేయడానికి ముందు రోజే నోటీసు లు ఇవ్వడం ప్రతి కూడలి లో పోలీస్ వారు పెద్ద ఎత్తున మొహరించి నిరసన కు వచ్చిన వారిని అక్రమ అరెస్ట్ చేయడం దారుణమన్నారు ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధంగా ఇచ్చారని ఇది చెల్లదని అన్నారు ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరణ పార్లమెంట్ 13 మెజార్టీతో ఆమోదం తెలిపితే దాన్ని కోర్టు అంగీకరించి తర్వాత వర్గీకరణ చేయండి అయితే మోడీ ప్రభుత్వంలో ధర్మాసనం 7 మంది జడ్జీలతో రాజ్యాంగానికి విరుద్ధంగా జడ్జిమెంట్ ఇచ్చారని తెలిపారు దీనివల్ల భారత దేశంలో వెనకబడిన తరగతులకు చిచ్చు పెట్టినట్టారని ఆరోపించారు మాలలు 80 శాతం బీదరికం లో ఉన్న విషయాన్ని గుర్తించని ప్రభుత్వం ఈ వర్గీకరణ ప్రోత్సాహించడం దుర్మార్గమన్నారు సర్వోన్నత న్యాయమూర్తులారా మీరు దళితుల మధ్య చిచ్చు పెట్టడం శోచనీయమన్నారు రాజకీయాలు ఐదు సంవత్సరాలు ఉంటాయి పోతాయి అయితే మీరు ఇచ్చే తీర్పు వందల సంవత్సరాలు నిలబడిపోతాయనే విషయాన్ని గుర్తించలేక పోయారని వాపోయారు

## జిల్లాలో గ్రామసభలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: నెల 23న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న గ్రామసభలను జిల్లాలోని అన్నిగ్రామ పంచాయతీల్లో విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నుండి.. ఈ నెల 23న రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామపంచా యతీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న గ్రామసభల సంసిద్ధతపై జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి.. అన్ని మండలాల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 23వ తేదీన జరిగే గ్రామసభలలో ఆయా మండల ప్రత్యేక అధికారులు గ్రామ సదస్సులో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామసభలు నిర్వహించి..గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతోందన్నారు. గ్రామ సభలకు అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను, సామాజిక బాధ్యత వహించే ప్రతిఒక్కరినీ కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి పట్టుకొమ్మలు.. గ్రామాలే అని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం.. గ్రామసభల ద్వారా గ్రామాల్లో అవసరాలను గుర్తించడం, అందుకు తగ్గ అభివృద్ధి పనుల నిర్వహణ కోసం ప్రణాళికలు రూపొందించుకుని గ్రామస్థుల సమక్షంలో ఆమోదించడం జరుగుతుంద న్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే అభివృద్ధి పనుల గుర్తింపు - ప్రణాళికా ప్రక్రియను రూపొందించుకునేందుకు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన 3లో

## ఐదు గ్రామాలలో

# మరలా రీ సర్వే చేయిస్తాం

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ : రాజంపేట మండలం అన్నమయ్య డ్యాం వరద బాధితుల విషయంలో నష్టపోయిన ఐదు గ్రామాలలో మరల రీ సర్వే చేయిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలియజేశారు. బుధవారం రాజంపేట మండలం పులపత్తూరు గ్రామాన్ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పులపత్తూరు గ్రామం, అరుంధతివాడ, హరిజనవాడలలో పర్యటించారు. వరదలలో దెబ్బతిన్న ప్రాంతాలను, ఇళ్లను, గ్రామ సమీపంలోని చెయ్యేరు పరివాహక ప్రాంతాన్ని, ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి బాధితులు ఎంతమంది, నష్టపరిహారం ఎంతమందికి అందింది, పునరావాసం నిమిత్తం ఎంతమందికి ఇల్లు మంజూరు చేశారు, పూర్తి అయిన ఇండ్లు ఎన్ని, ప్రగతిలో ఉన్న నిర్మాణాలు ఎన్ని, ఇంటి బిల్లులు చెల్లింపు, వ్యవసాయ, ఉద్యానవన పంటల పరిహారం మంజూరు, రోడ్లు, నీటి సౌకర్యం తదితర అంశాలలో స్థానిక గ్రామస్తులు మరియు అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు అంశాలలో తమ సమస్యలను కలెక్టరుకు విన్నవించారు. ప్రజల సమస్యలను ఓపికగా, సావధానంగా ఆలకించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేసారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి తమకు పూర్తిస్థాయి ఆర్థిక సహాయం అందలేదని పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ప్రతి లబ్ధిదారుకు సంబంధించి ఎంత డబ్బు మంజూరు అయింది, ఇప్పటివరకు ఎంత మొత్తాన్ని వారి అకౌంట్లో జమ చేశారు, ఇంకెంత బిల్లు రావాల్సి ఉంది, ఏ కారణంగా పెండింగ్‌లో ఉంది, అలాగే ఇంటి నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు ఎన్ని సిమెంట్ బస్తాలు ఇచ్చారు, ఎంత స్టీల్ ఇచ్చారు తదితర అన్ని విషయాలతో ఐదు గ్రామాలలో గ్రామ సచివాలయంలో లబ్ధిదారుల వివరాలను ప్రదర్శించాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వ్యవసాయ, ఉద్యానవన పంటలకు సంబంధించి అందిన పరిహారం, మంజూరు చేసిన భూమి వివరాలను కూడా లబ్ధిదారు వారీగా సచివాలయంలో ప్రదర్శించడంతోపాటు సదరు లబ్ధిదారుకు వివరాల అందజేయాలని అధికారులను ఆదేశించారు. అన్నమయ్య ప్రాజెక్టు వరదల కారణంగా దెబ్బతిన్న ఐదు గ్రామాలలో మరలా రీ సర్వే చేయించి ఇంకను నష్టపరిహారం అందాల్సిన బాధితులు ఎవరైనా ఉంటే నమోదు చేయడం జరుగుతుందని, వివిధ అంశాలలో నష్టపోయిన బాధితులకు ఇంకను ఏదేని పరిహారం అందాల్సి ఉంటే ప్రభుత్వానికి నివేదించి పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు స్పష్టం చేసారు. అన్నమయ్య ప్రాజెక్టు పరిధిలో వరదల ద్వారా దెబ్బతిన్న ప్రాంతమైన పులపత్తూరు గ్రామాన్ని ఈనెల 23న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు సందర్శించే అవకాశం ఉందని, 5లో

## రామన్నతలపల్లి లో పంట నమోదు పరిశీలన

### లింగాల మండల వ్యవసాయధికారి రమేష్



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని రామన్నతలపల్లి గ్రామంలో ఈ ఖరీఫ్ 2024 లో సాగు చేసిన ప్రతి పంటకు సంబంధించి పంట నమోదు చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయధికారి రమేష్ సూచించారు. బుధవారం పెద్దకూడాల రైతు సేవ కేంద్రం పరిధిలోని రామనూతలపల్లి గ్రామంలో జరుగుతున్న ఈ -పంట నమోదు కార్యక్రమాన్ని తుమ్మలూరు ఈశ్వర్ రెడ్డి అనే రైతు వేసిన వేరుశెనగ పంట లో పంట నమోదును ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులైవుతారని రైతులకు తెలియచేసారు. అలాగే పంట నమోదులో ఎలాంటి అవకతవకలు లేకుండా చేయాలనీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మౌనిక ఐ సి ఆర్ పి అరుణ,మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి సభాస్థలిని పరిశీలించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలోని మైసూర్ వారి పల్లి లో ఈనెల 23న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వస్తున్న సందర్భంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, టిడిపి ఇంచార్జ్ రూపనంద్ రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు సభాస్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. కేవలం పాసులు ఉన్న వారికి మాత్రమే అనుమతి ఉన్నదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టి నాగేంద్ర, మనీ, తిప్పన రాజశేఖర్, పసుపులేటి జయచంద్ర, గడికోట సుబ్బరాయుడు, గుండయ్య నాయుడు, టీ మణి, గిద్దలూరు భాను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి చొరవతో అంబులెన్స్

టిడిపి నేత జీవి రమణ




వేంపల్లె, మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి చొరవతో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకి అదనంగా మరో అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని టిడిపి నేత జీవి రమణ వెల్లడించారు. బుధవారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా సమక్షంలో అంబులెన్స్ వాహనాన్ని ట్రిపుల్ ఐటీ అధికారులకు అప్పజెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్సీ ట్రిపుల్ ఐటీని సందర్శించినప్పుడు దాదాపు 8 వేల మంది విద్యార్థులు, వెయ్యికి పైగా సిబ్బంది ఉన్నారని డైరెక్టర్ తో పాటు సిబ్బంది ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారన్నారు. ట్రిపుల్ ఐటీలో కేవలం ఒక అంబులెన్స్ ఉన్నందున విధ్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన అవసరాలు తీర్చలేక పోతున్నట్లు వివరించారన్నారు. స్పందించిన ఎమ్మెల్సీ వెంటనే ట్రిపుల్ ఐటీకి అదనంగా మరో అంబులెన్స్ మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. ఈమేరకు ట్రిపుల్ ఐటీకి అదనంగా మరో అంబులెన్స్ ఏర్పాటు చేశారన్నారు. ట్రిపుల్ ఐటీ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ చొరవ పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జియూకేటీ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ అమరేంద్ర సంద్రా, ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి రవి కుమార్, టిడిపి నాయకులు దేశం సుబ్బారెడ్డి, భాను కిరణ్, పోతిరెడ్డి శివ, కృష్ణారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ పై అవగాహన సదస్సు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం హెల్త్ ఎడ్యుకేటర్ నాగమణి రెడ్డి వైద్య సిబ్బందికి ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1897 సంవత్సరంలో రోనాల్డ్ రాస్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త ఆగస్టు 20వ తేదీన దోమల ద్వారా మలేరియా వస్తుందని కనుగొన్నందున ప్రపంచ దోమల దినోత్సవ జరుపుకుంటామని, దోమల ద్వారా వచ్చే జ్వరాలు మలేరియా, డెంగ్యూ ఫైలేరియా దోమల ద్వారానే వస్తుందని, దోమల నిర్మూలనకు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఫ్రైడేను డ్రైడేగా పాటిస్తూ నిల్వ ఉన్న నీటిని వారానికి ఒకసారి కడిగి కొత్త నీరు పట్టుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, దోమలను గుడ్డు స్థాయిలోనే చంపాలని, దోమల నియంత్రణ అందరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా 16 సంవత్సరాలు నిండిన బాలికలకు కౌమార టిడి ఇంజక్షన్లు కూడా వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డేవిడ్, సుబ్బరాయుడు, కార్యక్రమంలో ఎఎన్ఎం పుల్లమ్మ, ఆశాలు చంద్రకళ, రామాంజనమ్మ పాల్గొన్నారు.

# ఏక్ పేడ్ మా కే నామ్ - అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమం



పులివెందుల రూరల్, మేజర్ న్యూస్ : పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల"లో బుధవారం ఆగస్టు 21వ తేదీన "ఏక్ పేడ్ మా కే నామ్ - అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమం లో భాగంగా కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు కళాశాల పరిసరాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ స్వయంగా నేరేడు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ జాతీయ సేవ పథకము అధికారులు డాక్టర్ జయమ్మ మరియు డాక్టర్ నివేదిత, అధ్యాపకులు శ్రీమతి అరుణ, డాక్టర్ రాజేష్, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మైదుకూర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో హెచ్ఐవిపై అవగాహన సదస్సు



మైదుకూర్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ, నిర్మూలన మండలి మరియు వై.యస్.ఆర్ కడప జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ మరియు చైల్డ్ ఫండ్ ఇండియా వారి ఆధ్వర్యంలో మీకు తెలుసా 2024 అవగాహన కార్యక్రమంను గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ, మైదుకూర్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడోల్సంట్ కౌన్సిలర్ సుబ్రహ్మణ్యం, ఐసిటిసి కౌన్సిలర్ ప్రసాద్ గారు, కళాశాల సిబ్బంది చంద్రశేఖర్ గారు, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు. అడోల్సంట్ కౌన్సిలర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువత వారి జీవన నైపుణ్యాలు గురించి తెలియచేసారు. ఐసిటిసి కౌన్సిలర్ ప్రసాద్ మాట్లాడుతూ హెచ్ఐవి మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలలపాటు (ఆగస్టు 12 నుండి అక్టోబర్ 11 వతేది వరకు) న్యాకో (%చీూజూ%) నేతృత్వంలో " మీకు తెలుసా " రాష్ట్రస్థాయి "ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేసారు. చైతన్య ఎడ్యుకేషల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సిబ్బంది మాబుచాన్, మరియు చైల్డ్ ఫండ్ ఇండియా సిబ్బంది దర్బార్ మాట్లాడుతూ ప్రసార మార్గాలు, చట్టం 2017, 1097 టోల్ ఫ్రీ నంబర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా సిబ్బంది అమీర్ మరియు చైతన్య ఎడ్యుకేషనల్ మరియు రూరల్ డెవలప్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒరియంటెషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: కడప నగరంలో బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరము నందు జిల్లాలో లాబ్ టెక్నీషియన్లకు మైక్రోస్కోపీ గురించి రీ ఓరియంటేషన్ ట్రైనింగ్ ను ఇంచార్జ్ డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ శశి భూషణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమము 21-08-24 నుండి 30-08- 24 వరకు ఇందులో ప్రీ టెస్ట్ మరియు పోస్ట్ టెస్ట్ నిర్వహించి వారి యొక్క నిపుణతను వేసుకుంటామని . మలేరియా ప్యారాసైటును మైక్రో స్కోప్ లో కనుగొనడం ప్రాక్టికల్ గా చూపించడం జరుగుతుందన్నారు. ఈ ట్రైనింగును డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఎన్.వి.బి. డి.సి.పి విజయవాడ నుండి వచ్చిన శ్రీమతి సుభద్ర నిర్వహించారు. కార్యక్రమంలో డి.ఎం.ఓ మనోరమ ఏ.ఎం.ఓ వెంకటరెడ్డి,మలేరియా సిబ్బంది, ఎల్.టి లు పాల్గొన్నారు.

# కడపలో కమిషనర్ వై.ఓ.నందన్ మార్నింగ్ విజిట్



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : కడప నగరంలో కమిషనర్ వై.ఓ. నందన్ మార్కింగ్ విజిట్ లో భాగంగా శ్రీరామ్ నగర్, కాకర్ల సుబ్బారెడ్డి కాలనీ, ఎర్రముక్క పల్లి, గోశాల, అంగడి వీధి మరియు రిమ్స్ హాస్పిటల్ ప్రాంతాలని ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులతో కలసి సందర్శించారు. కమిషనర్ శ్రీరామ్ నగర్ నందు రోడ్డుపై కాలువ నీరు నిలిచి ఉండటంపై వచ్చినటువంటి పిజిఆర్ఎస్ కంప్లైంట్ పరిశీలించారు. శ్రీరామ్ నగర్ నుండి సబ్ జైల్ వరకు కచ్చా డ్రైన్ ఏర్పాటు కొరకు వెంటనే ప్రణాళికలను సిద్ధం చేసి పనులను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. సబ్ జైల్ ఆపోజిట్ రోడ్డు నందు ఉన్నటువంటి కల్వర్టు డి- సిల్టేషన్ పనులను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని శానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. కాకర్ల సుబ్బారెడ్డి కాలనీ నందు ప్రజలకు నీటి సరఫరా అందించుటకు ఇంజనీరింగ్ విబాగా అధికారులతో కలిసి పరిశీలించి నీటి సరఫరా కొరకు అవసరమగు పైప్ లైన్స్‌కు సంబంధించి ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి పైప్ లైన్స్ ఏర్పాటు చేయవలసిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. అనాథరైజ్డ్ లేఔట్స్ కి సంబంధించి పర్మిషన్స్ ఇచ్చినప్పుడు లేఔట్స్ నందు నీటి సరఫరాకు సంబంధించిన పైప్ లైన్,రోడ్స్ స్ట్రీట్ లైట్స్ ఎలక్ట్రికల్ సప్లై అన్నిటినీ పరిశీలించి అప్రూవల్స్ చేయవలసిందిగా టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. ఎర్రముక్కపల్లి జంక్షన్ నుండి రోడ్డు వైడనింగ్ పరిశీలించిన గౌరవ కమిషనర్ గారు అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి తగు పరిష్కారం ఏర్పాటు చేస్తామని సూచించారు. రోడ్డు వైడరింగ్ కి సంబంధించిన మార్కింగ్స్ పరిశీలించారు. గోశాల నందు సందర్శించిన గౌరవ కమిషనర్ గారు గోవుల యొక్క వివరాలను పరిశీలించి వాటి యొక్క ఆరోగ్య పరిస్థితులను గురించి ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. గోవులకు సంబంధించిన దాన ఏర్పాటు వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని వాటికి తగిన గడ్డి ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని గోశాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గోశాల వనం వద్ద గోవుల కోసం గడ్డి ఏర్పాటు చేయుటకు స్థలం చదివిన చేసి దానిపై ఎర్రమట్టిని ఏర్పాటు చేసుకొని గడ్డిని పండించే విధంగా చర్యలు చేపట్టాలని హార్టికల్చర్ వారికి ఆదేశాలు జారీ చేశారు. గోశాలకు సంబంధించిన ఫైల్స్ అన్నింటిని సబ్మిట్ చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. అంగడి వీధి నందు ఏర్పాటు చేసినటువంటి డ్రైన్ ఒక నాణ్యతలను పరిశీలించిన గౌరవ కమిషనర్ గారు ప్లాస్టింగ్ చేయించాలని అదేవిధంగా బెడ్ వర్క్ నందు నాణ్యత లోపాలు గుర్తించి వాటిని సరిచేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. రిమ్స్ నందు అధికారులతో కలిసి పరిశీలించిన గౌరవ కమిషనర్ స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు కొరకు ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. డెంటల్ కాలేజ్ వెనకవైపు ఉన్నటువంటి హాస్టల్స్ ఎందు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయుట కొరకు ప్రణాళికను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి మధుసూదన్ రెడ్డి



తొండూరు మేజర్ న్యూస్ : తొండూరు మండలంలోని పలు ఎరువుల దుకాణాలను బుధవారం వ్యవసాయాధికారి మధుసూదన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాతోపాటు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రైవేటు డీలర్లను కూడా ఆయన హెచ్చరించారు. రైతులకు అందించే పిచికారి మందులను కాలపరిమితి చెల్లిన వాటి రైతులకు ఇవ్వరాదని ఆయన తెలిపారు. లేని యడల ప్రవేట్ డీలర్లు పై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేటు డీలర్లు యూరియా కృత్రిమ కొరత సృష్టించినా,ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అత్యాచార ఘటనకు విద్యార్థుల నిరసన ర్యాలీ




పుల్లంపేట, మేజర్‌న్యూస్ : వైద్య విద్యార్థిని మౌమితా అత్యాచార ఘటనను వ్యతిరేకిస్తూ శ్రీ శివ పార్వతి హై స్కూల్ విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. యావత్ దేశాన్ని నిర్ఘాంతర పరిచిన కోల్ కత్తా వైద్య విద్యార్థిని అత్యాచార ఘటనపై శ్రీ శివ పార్వతి హై స్కూల్ విద్యార్థులు మరియు మహిళా ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. పాఠశాల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీగా వెళుతూ..ఆడపిల్లలను గౌరవిద్దాం, ఆడపిల్లలను బ్రతకనిద్దాం, ఆడపిల్లలను అత్యాచారం చేసిన వారిని అఠినంగా శిక్షించాలి,ఆడపిల్లలు లేనిదే ఈ సృష్టి లేదు,స్త్రీలను కాపాడుదాం, వి వాంట్ జస్టిస్ అంటూపలు నినాదాలతో పలు వీధులలో ర్యాలీగా కలయ తిరుగుతూ నిందితులని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు మహిళా ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## శాంతిభద్రతల పరిరక్షణకు తొలి ప్రాధాన్యత

### ములకలచెరువు నూతన సిఐ రాజా రమేష్ స్పష్టం



ములకలచెరువు,మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం, ములకలచెరువు సీఐగా రాజా రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ మధు రాయచోటి విఆర్‌కు బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో సత్యసాయి జిల్లా కొత్తచెరువులో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సీఐ రాజా రమేష్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్నారు. ఇందుకు రాజకీయ నాయకులు,ప్రజలు సహకరించాలని కోరారు. పార్టీలకు అతీతంగా స్నేహ భావంతో మెలగాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని,అక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట ,ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్.ఐ గాయత్రి,స్టేషన్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిబ్బంది ఏఎస్ఐ భాస్కర్ నాయక్,హెడ్ కానిస్టేబుల్ లు,నరసింహులు,శంకర్ నాయక్,రమణ,విజయ్ కుమార్,కానిస్టేబుల్స్ హరి,సిరాజ్,నాగిన్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లిని కలిసిన సాయి లోకేష్



రాజంపేట, మేజర్ న్యూస్: రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని బిజెపి రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం భేటీ అయ్యారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు.

# అంగన్వాడీ సమ్మె కాలపు హామీలను అమలు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్




మదనపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేలు అమలు చేయాలని,ఆన్ లైన్ యాపులు రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. బుధవారం పీలేరు అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద 50 మంది అంగన్వాడీలు ఏఐటీయూసీ అనుబంధమైన ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషనులో చేరారు. వారికి ఏఐటీయూసీ నాయకులు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధమైన అంగన్వాడీ అసోసియేషనులో చేరినందుకు వారికి ఏఐటీయూసీ జిల్లా సమితి తరపున అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం అంగన్వాడీల చేత వెట్టిచాకిరి చేయించుకొని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ప్రభుత్వంలో 42 రోజులపాటు అంగన్వాడీలు వీరోచిత పోరాటం సాగించారని ఫలితంగా సమస్యలు పరిష్కరిస్తామని రాత పూర్వకంగా హామీ ఇచ్చారని, నేడు అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం అంగన్వాడీల సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని కోరారు. ఈ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణప్ప,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నర్సింహులు,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి,అంగన్వాడీలు ప్రేమ, సుహాసిని, రూపా, శారద, ప్రభావతి, రజని,వాహిదా,రెడ్డమ్మ, శ్రీదేవి, రాజేశ్వరి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట డిఎస్పీగా ఎన్ సుధాకర్



రాజంపేట, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట డిఎస్పీగా ఎన్. సుధాకర్ నియమిస్తూ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కడప స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా ఉన్న సుధాకర్ ను రాజంపేటకు బదిలీ చేస్తూ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ఉత్తర్వులిచ్చారు.

# జిల్లాలో గ్రామసభలను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలను నిర్వహించుకోవడం జరుగుతుం దన్నారు. అందుకు ఆయా మండలాల ఈవో పిఆర్డిలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, పంచాయతీ సెక్రెటరీలు సంబందిత పనులపై సమీక్షించుకుని వాటి నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామసభలు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వం రూపొందించిన ఈఎంఎంఎస్ యాప్ ద్వారా ఫోటోలు, వీడియోలు, సంబందిత మినిట్స్ నోట్ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడి జోయల్ విజయ్ కుమార్, డిపిఓ ప్రభాకర్ రెడ్డి, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అయిషాన్ బాషా, ఏఈ ఏడుకొండలు, పశుసంవర్ధక శాఖ జేడీ డా. శారదమ్మ, మండల కేంద్రాల నుండి తహశీలర్లు, ఎంపీడీవోలు, టెక్నీకల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డ్వామా, గ్రామ సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.మునిగోపాలకృష్ణ,ధనలక్ష్మీ దంపతుల ఔదార్యం

### సీనియర్ సిటీజన్స్ సంఘానికి రూ.20 వేలు విరాళం
### అభినందించిన రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి సమావేశం మంగళవారం ఏలూరు జిల్లాలోని ద్వారక తిరుమలలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి,ప్రధాన కార్యదర్శి రామచంద్ర రావు,కోశాధికారి మదన్ మోహన్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు కాండా నిర్మలా,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ,ఇంచార్జి ప్రెసిడెంట్ సత్య నారాయణ,ఉమా మహేశ్వర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర సంఘాన్ని బలోపేతం చేయాలని అందుకు సభ్యులందరు కలసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్మనెంట్ ప్రీవిలేజ్ మెంబర్స్ ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మునిగోపాల కృష్ణ,జిల్లా మహిళా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మిలు సంయుక్తంగా రాష్ట్ర కమిటీకి రూ. 20 వేలు నగదు విరాళంగా అందజేశారు. దీంతో పర్మనెంట్ ప్రీవిలేజ్ మెంబర్ అయ్యారు. ఇందులో భాగంగా రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శిలు ధనలక్ష్మి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమా మణేశ్వర్, సాగర్, వెంకటరమణ, ప్రకాష్ రావు,ప్రసాద్,మంగపతి,సత్య నారాయణ పాల్గొన్నారు. ముని గోపాల కృష్ణకు జాతీయ స్థాయి ఎన్టిఆర్ లెజెండరీ నంది అవార్డు -2024 అందుకోవడం పట్ల రాష్ట్ర కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పురాణం త్యాగమూర్తి శర్మ విగ్రహ ఏర్పాటుకు విరాళాల ప్రకటన



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని జ్ఞానోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాల నందు ప్రజా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో మూడు రోజుల క్రితం కాలధర్మం చెందిన పురాణం త్యాగమూర్తి శర్మ సంస్మరణ సభ జరిగింది. బుధవారం ప్రజా చైతన్య స్రవంతి అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు అధ్యక్షతన,కథా నవలా రచయిత టీ.ఎస్.ఎ కృష్ణమూర్తి వ్యాఖ్యాతగా జరిగిన ఈ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ త్యాగమూర్తి శర్మ విద్య,సామాజిక,సాహిత్య,సాంస్కృతిక సేవలను గురించి వారితో తమకున్న అనుబంధా లను గూర్చి ప్రసంగించారు. మదనపల్లె పట్టణంలో ఏదేని కూడలిలో త్యాగమూర్తిశర్మ విగ్రహం ప్రతిష్టించాలని,ప్రతి ఏటా వారి పేరిట పండితునికి పురస్కార ప్రదానం చేయాలని సూచించారు. విద్యార్థిదశలో త్యాగమూర్తి శర్మ మిత్రుడైన విశ్రాంత బ్యాంకు డైరెక్టర్ వై.శ్రీనివాసులు రెడ్డి విగ్రహానికి అయ్యే ఖర్చు తాను అందిస్తానని సభాముఖంగా ప్రకటించారు. మురళీధర రావు తాము విగ్రహ ప్రతిష్టాపన కోసం పదివేల రూపాయలు ఇవ్వగలమని ప్రకటించారు. ప్రొఫెసర్ బి.శ్రీనివాసులు, మురళీధరరావు, వి.యం.నాగరాజ తదితరులు కమిటీగా ఏర్పడి పైకార్యక్రమాలు నిర్వర్తించాలని సభికులు సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఈవో ప్రొఫెసర్ కె.నరసింహులు, జోళపాలెం భవానీ ప్రసాద్,చైతన్య భారతి సంపత్ కుమార్, పండిత వాసా కృష్ణమూర్తి,రిటైర్డ్ మున్సిపల్ మేనేజర్ వైద్యం రామకృష్ణ, సూర్యనారాయణ,విశ్వనాథ రావు,జి.రామ్మోహన్ రెడ్డి,కొడవటి ప్రభాకర్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముని గోపాలకృష్ణ,ప్రజా చైతన్య స్రవంతి కార్యదర్శి ధర్మాధిపతి నాగభూషణ రావు,కమిటీ సభ్యులు ఆలూరి సురేష్,ఎన్.శ్రీనివాసులు నాయుడు మరియు పురాణం త్యాగమూర్తి శర్మ అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామాలల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం లోని అన్ని గ్రామాలల్లో పారిశుధ్యం పై అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు.బుధవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఉన్నటువంటి సభాభవనం నందు ఎంపిడిఓ బీరం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ సర్పంచ్ లు ఎంపీటీసీ లు అధికారులు చొరవ తీసుకుని గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.మండలం లోని రైతులు ప్రతి ఒక్కరు పంట నమోదు తప్పక చెపించు కోవాలని అన్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. గ్రామాలలో వీధిలైట్లు మరమ్మతులు చేయాలని ఆదేశించారు.సమావేశంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య కళాశాలకి చైర్లు టేబుల్లు హ్యాండ్ బేసిన్ కు కావాలని ఎంపీపీ కి వినతి పత్రాన్ని సమర్పించడం తో స్పందించిన ఎంపీపీ, ఎంపీపీ నిధుల ద్వారా జూనియర్ కళాశాలకి కావాల్సిన సామాగ్రి అందిస్తాం అని హామీ ఇచ్చారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని సూచించారు, అంతేకాకుండా రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్పు స్పింక్లర్స్ అందిస్తున్నట్లు తెలిపారు,తహశీల్దార్ ఇందిరా రాణి మాట్లాడుతూ ఎక్కడ అయిన రెవెన్యూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఆర్డబ్ల్యు ఎస్ఏఈ శివారెడ్డి మాట్లాడుతూ తొందరలో ఇంటి ఇంటికి తాగునీరు ప్రాజెక్టు పూర్తి అవుతుంది అని,ఎక్కడ కూడా తాగునీరు సమస్య లేదు అని వివరించారు.విద్యుత్ శాఖ పై పలు సమస్యలు రావడం తో వెంటనే అధికారులు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు,అంతేకుండా ప్రతి అధికారి తప్పకుండా సమయ పాలన పాటించాలని ఎవరైనా సమయ పాలన పాటించకుండా విధులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో వేముల ఎస్ ఐ ప్రవీణ్ కుమార్, వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి, నీలావతి, బాబ్జన్,లక్ష్మీదేవి,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా,సర్పంచ్‌లు నాగేళ్ల పార్వతమ్మ, మూలి చెన్నారెడ్డి, రామాంజనేయ రెడ్డి, రంగనాథము, సాకే రమంజనమ్మ,అర్జున్,మణికంఠ,అధికారులు ఆర్ అండ్ బి ఎ ఈ గణేష్ కుమార్ రెడ్డి, పి ఆర్ ఎ ఈ అబ్దుల్లా, ఏ పి ఓ నాగ సులోచన, ఏపీఎం మంజునాథ్, డాక్టర్ అఫ్రిన్, ఐసిడిసి అధికారులు సునీత, హసీనా, పంచాయతీ సెక్రటరీలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగులో కనిపించని భారత్ బంద్

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పుకు కనిపించని భారత్ బంద్ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మాల మహానాడు నాయకులు బుధవారం భారత్ బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అయితే జమ్మలమడుగులో మాత్రం భారత్ బంద్ ప్రభావం నామ మాత్రంగా జరిగింది. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ విద్యా సంస్థలు, కళాశాలలు తెరిచే ఉన్నాయి. బస్సులు తిరుగుతున్నాయి.

# చిరంజీవి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిమానులు



పొద్దుటూరు మేజర్ న్యూస్: పద్మవిభూషణ్, డాక్టర్ మెగాస్టార్, చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక పాత మార్కెట్ ఆంజనేయస్వామి గుడిలో చిరంజీవి పెరు మీద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఆయా ఆరోగ్య లతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు రామారావు, షరీఫ్ టైర్స్, జేబీ, మధు చిరు రాయల్, చంద్రధర్, ఖాదర్ వల్లి, ఇమామ్, బాబు రావు, చెన్న రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా బీరం సుబ్బారెడ్డి నియామకం



చెన్నూరు మేజర్ న్యూస్ : బిజెపి కడప జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డి సమక్షంలో బీరం విద్యా సంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డిని బిజెపి కడప జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు బీరం విద్యా సంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా నన్ను నియమించినందుకు సగర్వంగా ఉందని.జిల్లాలో బిజెపి పార్టీని విస్తృతం చేయడానికి అహర్నిశలు పార్టీ కోసం నా వంతుగా పోరాడుతానన్నారు.బిజెపి సిద్ధాంతాలు అందరికీ తెలియజేసి అవినీతి రహిత సమాజం కోసం పాటుపడతానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పినట్లు ఏకాత్మక మానవవాద సైద్ధాంతిక పునాదాలపై ఏర్పడి దేశ నిర్మాణంలో సమర్పిత భావంతో అంకుటిత దీక్షతో కృషి చేస్తూ దేశానికి పునరవైభవం తీసుకొచ్చి భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే లక్ష్యంగా ఏర్పడిన భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నన్ను నియమించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. బుధవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నట్లు తెలిపారు.నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# భారత్ బంద్ విజయవంతం

### బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య




పెండ్లిమర్రి, మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా బహుజన సంఘ ఐక్యవేదిక పిలుపు మేరకు బుధవారం కడప జిల్లా పెండ్లిమర్రి మండలం వెల్లటూరులో కొన్ని ప్రైవేట్ స్కూలు మూపియడం జరిగింది. నినాదాలు చేసి భారత్ బంద్ ను విజయవంతం చేసినారని బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల మనకు ఒరిగేదేమీ లేదు ఎస్సీ,ఎస్టీ , బీసీ, మైనారిటీలు కలుపుకొని రాజ్యాధికారం కోసం పోరాడే ప్రయత్నం చేయాలన్నారు. అన్నదమ్ముల్లా ఉన్నటువంటి మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టి విడదీసి పాలించు అనే పద్ధతిని కొంతమంది రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న కుట్ర ఇది అన్నారు. 341 ఆర్టికల్ ప్రకారం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు పూర్తి వ్యతిరేకమన్నారు. ఎస్సీ వర్గీకరణ ముసుగులో క్రిమిలేయర్ అనే పద్ధతి ద్వారా మొత్తంగా రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర పందుతున్నారు. ఈ విషయాన్ని మాదిగ సోదరులు అర్థం చేసుకోవాలని కోరారు. క్రిమిలేరు అనే పద్ధతి ఎస్సీ ఎస్టీలకు వర్తించదని తెలియజేశారు. ఎందుకంటే ఎస్సీ ఎస్టీలు ఇప్పటికీ అనుచితివేతకు మరియు అంటరాని తనానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడికుతల శరత్ బాబు, జిల్లా అధ్యక్షులు బత్తల శివ, యూత్ నాయకులు సాగర్, దేవిడ్, బహుజన సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన లక్కిరెడ్డి నారాయణరెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం చెండువాయి కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాచుపల్లి. పరుశు రాముడు, గంగయ్యల తల్లి మాచుపల్లి ఎల్లమ్మ 70 సంవత్సరాల వయస్సు తెల్లవారుజామున గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు సమాచారం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నార్ఐ పోల కొండు రాజశేఖర్ రెడ్డి ఫోన్లో మాచుపల్లి పరశురాముడు కుటుంబ సభ్యులనుపరామ ర్శించారు. అనంతరం బుధవారం ఉదయం చెండువాయి కాలనీలోని మృతురాలు ఎల్లమ్మ నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు లక్కిరెడ్డి నారాయణరెడ్డి, 5000 రూపాయలు, జెసిబి సుబ్బారెడ్డి 5000 రూపాయలు దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం చేశారు వారు మృతి చెందిన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ వెంకటాపురం కాలనీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని కార్యకర్తలకు రాజశేఖర్ రెడ్డి , గ్రామ పంచాయతీ టిడిపి నాయకులు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వెంకటయ్య, డీలర్ ఎల్లయ్య, వేణు, మల్లెం కొండయ్య, సంటి,టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కెజిబివి ఎస్ఓ ను సస్పెండ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి – వీరపోగు రవి

అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల కడుపు కొడుతున్న ఎస్ఓ ను సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి బుధవారం అట్లూరు మండల తహసిల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దారు రవిశంకర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ పాఠశాలలో 285 మంది విద్యార్థినిలు అక్కడ చదువుకుంటున్నారని వారికి ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం ఆహారం అందజేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ చాలీ చాలినటువంటి భోజనం పెడుతూ విద్యార్థుల కడుపు కొడుతున్న ఎస్ ఓ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు గత మూడు రోజుల నుండి అన్ని పత్రికలలో శీర్షికలు వెలువడినప్పటికీ పై అధికారులు ఎవరూ కూడా స్పందించకపోవడం దుర్మార్గమన్నారు విద్యార్థుల కడుపు కొడుతూ సంపాదనే ధ్యేయంగా లక్షలాది రూపాయలను అవినీతి అక్రమాలకు పాల్పడుతూ దొంగ బిల్లులు చేసుకుంటూ దొంగ రికార్డులు రాసుకుంటూ విద్యార్థుల కడుపు కొడుతూ డబ్బు సంపాదించుకుంటున్న అధికారిపై సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ కూడా ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి ఎస్ఓ పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, వి వంశీ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరచాలి

## తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు, మంత్రి సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





రాయచోటి,మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాలలోని యువకులలోని క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య అద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా క్రీడలను నిర్వహించడం చాలా హర్షణియ మన్నారు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు, టిడిపి నాయకులు మంత్రి సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు ప్రభుత్వ హైస్కూల్ ఏఐఎస్ఎఫ్ 89 వ వార్షికోత్సవ సంబరాలు అన్నమయ్య జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి కోటేశ్వర రావు అద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెదేపా పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి,రాయచోటి మానవత శాఖ చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి,మదన్ మోహన్ రెడ్డి,శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిదిలుగా హాజరైన వారిని స్పోర్ట్స్ నిర్వాహకులు ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. అనంతరం క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంబించి వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు స్థానిక ఎమ్మెల్యే ,రవాణా శాఖ మరియు యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో అన్నమయ్య జిల్లాలో క్రీడా హబ్ గా తిర్చిదేద్దందుకు కృషి చేస్తామన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని అందరు కుడా క్రీడా స్పూర్తిని ప్రదర్శించాలని కోరారు.రాబోవు రోజుల్లో అన్నమయ్య జిల్లా నుండి రాష్ట్ర,జాతీయ స్థాయిలలో ప్రతిభా కనబర్చాలని వారు ఆకాక్షించారు. నాలుగు రోజులు పాటు జరిగే క్రీడలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు ఆహారంతో పాటు బస చేసేందుకు ఏర్పాట్లు చేసిన ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులను వారు అభినందించారు.రాయచోటిలో క్రీడలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. క్రీడలలో రాణించే వారికి మంచి భవిష్యత్తు కూడా ఉంటుందని ప్రతి ఒక్కరూ క్రీడలలో ప్రతిభ చాటాలన్నారు.ఉద్యోగ అవకాశాల లో కూడా స్పోర్ట్స్ సర్టిఫికెట్లు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. అఖిల భారత సమాఖ్య ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి అందరి మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు.

# ఐదు గ్రామాలలో మరలా రీ సర్వే చేయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)



ఉపముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు అన్నింటిని పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు మరియు పోలీస్ శాఖకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి, హౌసింగ్ పీడీ శివయ్య, తాసిల్దారు, ఎంపీడీవో, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, పిఆర్ మండల స్థాయి ఇంజనీరింగ్ అధికారులు, గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు, రెవెన్యూ, సచివాలయ వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అనుకూల తీర్పును పునఃపరిశీలించాలి

## జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న డాక్టర్ యమలా సుదర్శనం




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకి వ్యతిరేకిస్తు భారత బంద్ లో భాగంగా మదనపల్లిలో మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న డాక్టర్ యమలా సుదర్శనం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.బుధవారం బంద్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధంగా ఇచ్చారని,ఇది చెల్లదన్నారు.ఆర్టికల్ 341 ప్రకారము వర్గీకరణను పార్లమెంట్ 1/3 వంతు మెజార్టీతో ఆమోదం తెలిపితే దాన్ని కోర్టు అంగీకరించి తర్వాత వర్గీకరణ చేయాలన్నారు.అయితే మోడీ ప్రభుత్వంలో సుప్రీం కోర్టు ధర్మాసనం 7 మంది జడ్జీలతో రాజ్యాంగానికి విరుద్ధంగా జడ్జిమెంట్ ఇచ్చారని,దీనివల్ల భారత దేశంలో వెనకబడిన తరగతులకు చిచ్చుపెట్టినట్లు అయిందన్నారు. మాలలు 80 శాతం పేదరికంలో ఉన్నారని,ఇది గుర్తించని ప్రభుత్వము వర్గీకరణకి ప్రోత్సాహించిందని విమర్శలు గుప్పించారు.ఈ విషయాన్ని సర్వోన్నత న్యాయస్థానం గమనించాలన్నారు.రాజకీయా లు ఐదు సంవత్సరాలు ఉంటాయి,పోతాయని అయితే కోర్టు ఇచ్చే తీర్పు వందల సంవత్సరాలు నిలబడిపోతుందని గుర్తు చేశారు.ఇకనైనా ఐక్యంగా ఉండి కార్యక్రమాలు జయప్రదం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.ఇదేవిధంగా వర్గీకరణ పెడితే క్రిమిలేయర్ వల్ల మన జాతి ఇంకా వెనక్కి వెళ్లిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మదనపల్లి పట్టణంలో ప్రభుత్వ,ప్రైవేట్ స్కూల్స్,షాపులు మూసివేసి బస్సులు నిలిపివేశారు.అయితే పోలీసులు రంగ ప్రవేశం చేసి బస్సుల రాకపోకలను పునరుద్ధరించారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ కన్వీనర్ యమల చంద్రయ్య,జిల్లా ఉపాధ్యక్షులు గుండా మనోహర్,జిల్లా అధికార ప్రతినిధి మోహన్,డివిజన్ అధ్యక్షులు లక్ష్మీపతి,జిల్లా నాయకులు మోహన,గ్యాస్ చంద్ర,రమణ, రామచంద్ర, కృష్ణప్ప, నాయకులు రామచంద్ర, అప్పల తిప్పయ్య, చంద్రయ్యలు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం : ఎస్.ఐ. బాలకృష్ణ



పీలేరు మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా పీలేరు ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాలు నివారించడానికి తగు జాగ్రత్తలు తీసుకొని వాహనాలు నడపాలని పీలేరు ఎస్ ఐ బాలక్రిష్ణ సూచించారు. పీలేరు పట్టణంలోని ఫైరోజ్ ఫంక్షన్ హాల్లో యూనియన్ లీడర్ బోదేషా ఆధ్వర్యంలో బిస్మిల్లా ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఆ సమావేశానికి ఎస్ ఐ బాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురై ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం మనం తరచూ చూస్తున్నామని, కాలం విలువైనది ప్రాణం అంతకంటే విలువైనదని, వాహనాలు నడపడంలో జాగ్రత్తలు పాటించి పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులకు సహకరించాలని,ప్రయాణికులతో గౌరవంగా నడుచుకోవాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు ధూమపానం, మద్యపానం, గుట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, లైసెన్స్ లేనివారికి వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ విధిగా లైసెన్స్,యూనిఫామ్,ఆర్సీ, పోలీస్ నెంబర్ ఉంచుకొని వాహనాలు నడపాలని సూచనలిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు రత్నకుమార్, మురళీధర్, హుమయూన్,చిరంజీవి, సోనా బాయ్, ఆటోడ్రైవర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను తొలగించాలి

## తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన టిడిపి నేతలు



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అక్రమ కట్టడాలను గుర్తించి వాటిని తొలగించాలని వేంపల్లె మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఎస్.రామమునిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ ను టిడిపి నేతలు కలిసి అక్రమ కట్టడాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామమునిరెట్టి మాట్లాడుతూ మండలంలోని అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి వేంపల్లె పట్టణ పరిధిలో ఉన్న రాజీవ్ నగర్ కాలనీలో 8 నుంచి 10 సెంట్ల స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించి సర్వేయర్ తో పాటు విఆర్ఓ లను పంపడం జరిగిందన్నారు. అది అక్రమ కట్టడమే అని ఎలాంటి అనుమతులు లేవని రెవెన్యూ అధికారులు నిర్ధారించడమైందన్నారు. అలాగే రాజీవ్ నగర్ కాలనీలో చాలా మంది అక్రమంగా స్థలాలను ఆక్రమించుకొని ఉన్నారని, వాటిపై కూడా సమగ్ర సర్వే చేపట్టాలని, అక్రమ కట్టడాలు, స్థలాలను గుర్తించి అర్హత కలిగిన నిరుపేదలకు ఇవ్వాలని తహసీల్దార్ ను కోరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శివారెడ్డి, విఆర్ఓ రవీంద్రారెడ్డి, టిడిపి మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, వెల్డింగ్ బాషా, విజయ్, రెడ్డయ్య,

# రాష్ట్ర స్థాయి పోటీలలో స్వర్ణ పతకం సాధించిన భరత్



కలసపాడు మేజర్ న్యూస్ : :విజయనగరంలో 18.8.2024న జరిగిన టైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలలో కలసపాడు యస్. కె విద్యా సంస్థల ప్రథమ ఇంటర్ ఎం.పి.సి విద్యార్థి ఎన్. లక్ష్మి యోగి భరత్ 68 కేజీల జూనియర్స్ విభాగంలో బంగారు పతకం సాధించాడు, యస్. కె విద్యా సంస్థల సి ఏ ఓ షేక్ హెచ్. ఎం. ఖాద్రి, ఏ. ఓ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పి.డి ఖాసీం పీరా, నరసయ్య అభినందించారు.

## మంచి ఆహారం,వ్యాయమంతో ఒత్తిడిని జయించవచ్చు

### బిహేవియరల్ థెరపిస్ట్ డాక్టర్ టి.అనుపమ వెల్లడి



కురబలకోట,మేజర్‌న్యూస్ : మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో మహిళల ఆరోగ్యం,పరిశుభ్రత మరియు భద్రతపై బుధవారం అవగాహన నిర్వహించారు.మహిళల జీవితంలోని ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించడానికి రూపొందించబడిన ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత బిహేవియరల్ థెరపిస్ట్ డాక్టర్ టి.అనుపమ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత,ఆరోగ్యం మరియు భద్రత అనేవి మూడు ప్రధాన అంశాలపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని ముఖ్యంగా మహిళలు వీటిని అనుసరించాలని ఆమె అన్నారు. వ్యక్తి గత ఆరోగ్యం యొక్క ప్రాధాన్యం,మంచి ఆహారపు అలవాట్లు,వ్యాయామం యొక్క ప్రాముఖ్యత గురించి అనుపమ విద్యార్థినులతో చర్చించారు.ముఖ్యంగా మహిళలు ఎలాంటి ఒత్తిడినైనా సులభంగా జయించాలని,వాటికీ కావలసిన నియమాలని విద్యార్థులకు తెలిపారు.ముఖ్యంగా మహిళలు మానసికంగా కుంగిపోయి ఆందోళన చెందుతున్నారు.చదువు,పని భారం,ఒత్తిడితో చిన్న చిన్న తప్పులు చేసి కన్నీళ్లు పెట్టుకోవాల్సి వస్తోంది.సుదీర్ఘకాలంగా ఈ పనులను చేస్తూ సతమతం కావడంతో మహిళలు తీవ్ర ఒత్తిడితో అనారోగ్యం బారిన పడుతున్నారు.ఒత్తిడిని నివారించాలనుకుంటే,ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని చేర్చుకోవాలని ఆమె అన్నారు.అయితే మీ సమస్యను మరింతగా పెంచే ఆహారాలను తీసుకోకుండా ఉండడం కూడా ముఖ్యమని చెప్పారు.వైస్ ప్రిన్సిపల్ (అకాడెమిక్స్) డాక్టర్ పి.రామనాథన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి డా.కె.చొక్కనాథన్ మరియు కోఆర్డి నేటర్లు ఆర్.ధనలక్ష్మి మరియు డాక్టర్ కె.హేమలత పాల్గొన్నారు.

## ఈ క్రాప్ పంట నమోదును పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి



వేముల మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక మీదిపెంట్ల రెవిన్యూ గ్రామంలో ఈ-క్రాప్ పంట నమోదును బుధవారం ఉదయం వేముల మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఏ.ఓ చెన్నారెడ్డి మాట్లాడుతూ వేముల మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 4,936 ఎకరాల్లో ఈ పంట నమోదు పూర్తయినట్లు తెలిపారు.2024 ఖరీఫ్ లో రైతులు సాగుచేసిన ప్రతి పంటను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ క్రాప్ ను ప్రభుత్వం సాంకేతికను వినియోగించి పక్కగా అమలు చేస్తామని తెలిపారు.ఈ పంట నమోదులో రైతులు మాత్రమే పెట్టుబడి రాయితీ పంటల బీమా వర్తించే అవకాశం ఉందని,రైతులు తమ పంటను ఈ క్రాప్ నమోదు చేసుకున్న తర్వాత రైతు సేవ కేంద్రంలో ప్రదర్శించే ఈ పంట జాబితాలో తమ పేరు పరిశీలించి ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు.అలాగే రైతు సేవ కేంద్రాలలో లభించే పోటాస్,డిఏపి,ఎన్:పి:కె కాంప్లెక్స్ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మీది పెంట్ల ఆర్.ఎస్.కె అసిస్టెంట్ సంతోష్ నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.

## వెలుగు సంస్థలో ఘనంగా జాతీయ వృద్ధుల దినోత్సవం

### వృద్ధులు,చిన్నారులకు దుప్పట్లు పంపిణీ



మదనపల్లె, మేజర్‌న్యూస్: అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా బెడ్ షీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి సాయి నమన ఇంటెర్ప్రైజెస్,వాటర్ ప్రూఫింగ్ కాంట్రాక్టర్ నాగేశ్వర్ రెడ్డి,ఆయన సతీమణి సునీత,వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డిలు హాజరయ్యారు.బుధవారం వెలుగు వృద్ధాశ్రమం లోజరిగిన కార్యక్రమంలో సోషల్ వర్కర్ గీత మాట్లాడుతూ వృద్ధులందరికి జాతీయ వృద్ధుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.వృద్ధాప్యం అనేది మనిషికి పసితనం వంటిదని చిన్న పలకరింపు కోరుకొనే వయస్సు వారిదని,ఆత్మీయ స్పర్శ కోసం పరితపించే మనసు వారిదని,ప్రతి ఒక్కరు ఈ వృద్ధాప్య దశని అనుభవించి తీరుతారన్నారు. కావున వృద్ధులను ప్రేమతో వారిని గౌరవిస్తూ వారి అనుభవాలను మనం తీసుకొని ముందుకు నడవాలని కోరారు. కాంట్రాక్టర్ నారాయణ రెడ్డి వారి సతీమణి సునీతల 17వ పెళ్లి రోజును పురస్కరించుకొని కేక్ కట్ చేయగా వెలుగు సిబ్బంది,చిన్నారులకు,వృద్ధులు శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం వెలుగు చిన్నారులకు, వృద్ధులకు బెడ్ షీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మీ, సోషల్ వర్కర్ గీత, వెలుగు సిబ్బంది స్వీటీ, చిన్నారులు వృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులను గౌరవంగా చూసుకోవడం, ఆత్మీయంగా పలకరించండి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ వృద్ధులను గౌరవం గా చూసుకోవడం వారిని ఆత్మీయంగా పాలకరించడం వలన వారిలో సంతోషం కలుగుతుంది అని జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా కల్లూరు వైద్యాధికారి డాక్టర్ శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండలం లోని కామనూర్ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వీరబ్రహేంద్ర, విజయేశ్వరి, అమ్మ నాన్న మదర్ థెరిస్సా వృద్ధ ఆశ్రమాలను కామనూరు ఆరోగ్య సిబ్బంది తో కలసి విజిట్ చేసి ఆశ్రమం లో ఉన్న వారి ఆరోగ్యం గురించి వివరాలు అడిగి నిర్వాహకులకు సలహా సూచనలు చేశారు.వృద్ధుల చిన్న చిన్న కోరికలను వారి అవసరాలను తీర్చడం వారు బరువు కాదు మన భాధ్యత అని వారిని ప్రేమతో చూసుకోవటం వల్ల వారిలో కొత్త ఉత్సాహం వస్తుంది అని సూపర్ వైజర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీ హెచ్ ఓ క్రిష్ణమ్మ సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ హెల్త్ అసిస్టెంట్ సుబ్బయ్య సీ హెచ్ ఓ లు దివ్య శిరీష ఏ యన్ ఎం లు సుప్రజ ఉమారాణి ఆశాలు లక్ష్మిదేవి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు



ముద్దనూరు మేజర్‌న్యూస్: ఉన్నత పాఠశాలల వద్ద, పెరిగివున్న కంపచెట్లు, చెట్ల పొదలు మందుబాబులకు, పేకాట పాపారాయుళ్లకు స్థావరాలు కాకూడదన్న ఉద్దేశం తో, ముద్దనూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద కంప చెట్లు, పొదల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్టు ముద్దనూరు సిఐ దస్తగిరి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాఠశాలల సమీపంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా కంపచెట్ల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.

## ప్రయాణికులకు అసౌకర్యంగా చిట్వేల్ ఆర్టీసీ బస్టాండ్

### పూర్తి చెత్త చెదారంతో నిండిపోయిన మరుగుదొడ్లు




చిట్వేలి మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుంది పత్రికలలో వచ్చిన వార్తలకు తక్షణమే స్పందించిన అధికారులు కొంతవరకు అక్కడ పరిస్థితులను పరిసరాలను పరిశుభ్రంగా చేయడం అక్కడ కొంతమంది ఆర్టీసీ అధికారులు కూడా ఉండడం సమంజసంగా ఉన్నప్పటికీ ప్రయాణికులు అక్కడ దిగిన వారికి మరుగుదొడ్లు అందుబాటులో లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు చూడడానికి మాత్రమే పైకి శుభ్రంగా ఉంటుంది లోపల మరుగుదొడ్లు లాంటివి చూస్తే అసౌకర్యంగా అపరిశుభ్రతగా ఉండడం గమనించవచ్చు బహిరంగ బహిర్గతంగా ఉన్న ప్రదేశాలను మాత్రం శుభ్రంగా తీర్చిదిన్నప్పటికీ మరుగుదొడ్లు వదిలేయడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు ఇక్కడఅధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడుతుంది ఆర్టీసీ అధికారులు తమకు ఏమి సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది ప్రజలకు ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ ఆర్టీసీ అధికారులపై ఉందని ఆర్టీసీ బస్టాండ్ లో కూర్చున్న ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు త్రాగడానికి కనీసం నీటి సౌకర్యం లేదు ఎండలు పూర్తిగా మండుతున్న వేళ ఫ్యాన్లు కూడా లేకపోవడం చాలా బాధాకరము ముఖ్యంగా ఆర్టీసీ సిబ్బంది ఎవరు అక్కడ లేకపోవడంతో ఆర్టీసీ బస్సులు కూడా బస్టాండ్ లోపలికి వచ్చి పోవడం లేదని ఎండ తీవ్రతకు బయట నిలబడటానికి తీవ్ర ఇబ్బందిగా ఉందని కచ్చితంగా అక్కడ కచ్చితంగా ఆర్టీసీ అధికారిని నియమించాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు రాజంపేట డిపో మేనేజర్ బస్టాండ్ పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తీవ్ర అసౌకర్యంగా ఉన్న ముఖ్యంగా మరుగుదొడ్లను తొందరగా అనుభవం లేక తీసుకురావాలని బస్టాండ్ లోకి నీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## వైసీపీ కడప జిల్లా అధ్యక్షులుగా పి.రవీంద్రనాథ్ రెడ్డి నియామకం



చెన్నూరు, మేజర్‌న్యూస్ : పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులుగా కమలాపురం మాజీ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,అలాగే కమలాపురం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జిగా యువనాయకులు పోచంరెడ్డి నరేన్ రామాంజుల రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించడంతో చెన్నూరు మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలు,ఆనందంతో చెన్నూరులోని పాత బస్టాండ్ సమీపంలో బాణాసంచా పేల్చి స్వీట్లు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐ పెద్ద ఓబన్నకు ఘన సన్మానం



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు పోలీస్ స్టేషన్‌కు ఇటీవల నూతనంగా వచ్చిన ఎస్సై బి.పెద్ద ఓబన్న స్థానిక పోలీస్ స్టేషన్లో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గుజ్జుల నాగేశ్వర రెడ్డి,తాలూకా ప్రధాన కార్యదర్శి యాడికి దశరథరామిరెడ్డి బుధవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సైతో వారు మాట్లాడుతూ.. శాంతి భద్రత విషయంలో సహకరిస్తామని ప్రజా సమస్యలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిసామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వైద్య విద్యార్థినిపై హత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి -సిఐటియు




పోరుమామిళ్ళ మేజర్ న్యూస్ : కలకత్తా నగరం ఆర్ జి కర్ హాస్పిటల్ లో వైద్య విద్యార్థిని పై హత్యాచారం చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని పోరుమామిళ్ల మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మాట్లాడుతూ ఓమహిళా వైద్యురాలిపై దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కఠినంగా శిక్షించాల్సినటువంటి బెంగాల్ ప్రభుత్వం సరైన సమయంలో స్పందించకపోవడం దారుణమని తెలిపారు. గౌరవ సుప్రీంకోర్టు సుమోటాగా స్వీకరించి 22వ తేదీ లోపు వివరాలు ఇవ్వాలని పదిమంది డాక్టర్స్ ను నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల అయినప్పటికీ మహిళలను చిన్నచూపు చూడడం దుర్మార్గమని తెలిపారు. మహిళలపై దాడులు, దౌర్జన్యాలు హత్యలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. కెవిపిఎస్ మండల కార్యదర్శి రత్నం మాట్లాడుతూ వైద్య విద్యార్థిని హత్యాచారం చేసి హత్య చేసినటువంటి దుర్మార్గున్ని పార్లమెంటు దగ్గర ఉరితీయాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రసాదు, రవి ,కిషోర్ ,బీబి, ఫాతిమా ,పకీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల గాలికుంటు వ్యాధికి టీకాలు



ముద్దనూరు మేజర్‌న్యూస్ : ముద్దనూరు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో, నాలుగు నెలలు దాటిన దూడలు, గేదెలు, ఆవులు, ఎద్దులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని పశువైద్యాధికారి వాసా శ్రీనివాస తెలిపారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా, ముద్దనూరు మండలంలోని కొత్తపల్లి పశు వైద్య కేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటరామిరెడ్డి హాజరై, పాడిపశువులకు గాలికుంటు టీకాలు వేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను విశదీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ శశిరేఖ, నాగమయ్య, యాసిన్, లావణ్య, ఆఫీస్ సబార్డినేట్ వీరేంద్రలు పాల్గొన్నట్లు తెలిపారు,

## భారత్ బంద్‌కు మద్దతుగా నిరసన

### ఆర్‌విపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసీ.పాములేటి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : భారత్ బంద్ సందర్భంగా రాయలసీమ విద్యార్థి పోరాట సమితి జమ్మలమడుగు లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి నిరసన చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఆర్‌విపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసీ.పాములేటి మాట్లాడుతూ దేశం లో బీజేపీ అధికారం లోకి వచ్చినప్పటి నుండి దేశం లోని ప్రజలు భయందోనాలకు గురి అవుతున్నారు బీజేపీ ప్రభుత్వం మనిషి మనిషికి మధ్య మతం అనే రంగు రుద్దుతూ అనేకమైన హింసాత్మక కార్యక్రమాలు చేస్తున్నారు. మణిపూర్ అల్లారులు ఇందుకు ఉదాహరణ అలాగే పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా లో ట్రైని డాక్టర్ ను మాన బంధం చేసి హతమార్చిన సంఘటన ఆంధ్రప్రదేశ్ లో నంద్యాల జిల్లా లోని నందికొట్కూరు లోని పది సంవత్సరాల బాలిక హత్య ఇలా ఎన్నో అసంగిక కార్యక్రమాలు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మ కు నీరుఎత్తినట్టు వ్యాహరిస్తున్నారు మీరు ఇలానే ఉంటే అమాయక ప్రజలు సంఘవిద్రోహ శక్తులకు మరియు కామాంధులకు బలైపోతారు కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటికి అడ్డుకట్ట వేసి అటువంటి వారిపై చెర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి తరుపున డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమం లో ఆర్‌విపిఎస్ నాయకులు ఏలియా, శ్యామ్ తరిధులు పాల్గొన్నారు.

## శాంతి సమాజ నిర్మాణమే మానవత లక్ష్యం

### కేంద్ర డైరెక్టర్ డా.ఏ.రామాంజనేయ రెడ్డి మానవతా ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



మేజర్ న్యూస్ చెన్నూరు: శాంతి సమాజ నిర్మాణమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క ముఖ్య లక్ష్యమని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కేంద్ర డైరెక్టర్ డా.ఏ.రామాంజనేయ రెడ్డి అన్నారు.మానవతా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా చెన్నూరు మండల అధ్యక్షులు ఆవుల బసిరెడ్డి, సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం సీతారామ సంకీర్తన క్షేత్రం నుండి చెన్నూరు పురవీధుల గుండా చెన్నూరు బస్టాండ్ వరకు పాఠశాలల విద్యార్థులతో కలిసి శాంతి ర్యాలీ నిర్వహించారు.అనంతరం బస్టాండ్ కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డి గూడెంలో 2004 సంవత్సరంలో మానవతా సంస్థ ఆవిర్భవించిందని రాష్ట్ర వ్యాప్తంగా 119 శాఖలతో 69000 మంది సభ్యులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.శాంతి సమాజ ముఖ్య ధ్యేయం దిశగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పనిచేస్తున్నారని.విలువలతో కూడిన శాంతి సమ సమాజ స్థాపనే ప్రధాన లక్ష్యంగా మానవతా పనిచేస్తుందన్నారు.ఆపదలో ఉన్నటువంటి వారిని ఆదుకోవడం తోపాటు రక్తదానం,ఉచిత అంబులెన్సు,బాడీ ఫ్రీజర్,వైకుంఠ రథం,విద్యలో మెరిట్ సాధించిన పేద విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం వంటి అనే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.అనంతరం సీఐ పురుషోత్తం రాజు, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మలు విద్యార్థులకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రహ్మణ్య శర్మ,పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జి.ఎన్ భాస్కర్ రెడ్డి,కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి,ఇందిరెడ్డి శివారెడ్డి, చీర్ల సురేష్ యాదవ్,ఆకుల ప్రసాద్ బాబు,శ్రీనివాసరాజు,చాణిక్య, ఆటో బాబు,ప్రతాప్ రెడ్డి,గాడి భాస్కర్,రవిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యా ప్రభుత్వ దొరవారు ఇటువైపు కొంచెం చూడండి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందులలోని సత్రం బడి సమీపంలో ఉన్న శ్రీరామ హాల్ రోడ్డు కు మలుపు తిరిగే ప్రాంతంలో అతి ప్రమాదకరంగా మారిన ఈ రోడ్డును బాగు చేయాలని వేడుకుంటున్నాము. ఈ ప్రదేశంలో ఎంతోమంది వాహనదారులు కిందపడి కాళ్లు చేతులు విరగొట్టుకున్నారని.. భవిష్యత్తులో ఇలాగే ఉంటే ఇంకా ఎంతమంది కాళ్లు చేతులు విరగొట్టుకోవాల్సి వస్తుందో? ... అలా కాకుండా అందరూ బాగుండాలి అందులో నేను ఉండాలి అనుకుని కావున అసంపూర్తిగా అతి ప్రమాదకరం ఉన్న ఈ పనుల నిర్మాణం చేసిన కాంట్రాక్టర్లకు చెప్పి చేయిస్తారో...లేకా మీరే చొరవ చూపి చెయిస్తారో సమస్యను పరిష్కరించాలని పులివెందుల అధికారులకు వాహనదారులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా రాష్ట మాల మహానాడు రామాజీవర్గం నిరసన




ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా బుధవారం రాష్ట్ర మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఉల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాల మహానాడు రామాజీవర్గం నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక పట్టణం నందు పాత బస్టాండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన రాష్ట్ర మాలమహానాడు జిల్లా నాయకులు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షుడు ఉల్లి కిరణ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా ఈ నిరసన ర్యాలీ తెలియజేయడం జరిగింది. అనంతరం కడప జిల్లా ఉపాధ్యక్షులు సంగటి పుల్లయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు దళిత బిడ్డలకు ఇది బాధాకరణమని, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేస్తూ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల ఓబులేసు, యువజన కార్యదర్శి సి.కె. కుమార్, జమ్మలమడుగు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రెడ్డి తోట సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాల నియంత్రణపై అవగాహన



కడప క్రైమ్ మేజర్ న్యూస్: ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు దొంగతనాలు జరగకుండా చిన్నచౌకు పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకరాపురం లో చిన్నచౌక్ ఎస్.ఐ రవికుమార్ బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. అయన మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా తిరుగుతున్నా, అసాంఘిక కార్యకలాపాల సమాచారం డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు ఇళ్ల కు తాళం వేసి వేరే ఊళ్లకు వెళ్లే ప్రతి ఒక్కరు పోలీసులకు సమాచారం ఇవ్వాలని లాక్ హౌస్ మోనిటరింగ్ సిస్టంను విని యోగించుకోవాలని కోరారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## చర్చి బాధితులకు అండగా ఉంటాం

### వైస్ ఎంపీపీ ద్వజారెడ్డి



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ఎస్ఏఎల్సి చర్చి ప్రాంగణంలో మిషనరీల బంగ్లాను కూల్చి వేతకు గురై ఇబ్బందులు పడుతున్న బాధితులకు తాము అండగా ఉంటామని వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి అన్నారు. బుధవారం చర్చి బంగ్లా ను ఆయన పరిశీలించి బాధితులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్నో దశాబ్దాలుగా చర్చి ప్రాంగణంలో నివాసముంటున్న బాధితులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా అండగా ఉంటామని ఆయన అన్నారు. అర్ధరాత్రి సమయంలో దాడులు చేయడం సబబు కాదని ఆయన అన్నారు. కేవలం పథకం ప్రకారం చర్చి భూములను తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకునే దురుద్దేశంతోనే ఈ దాడులు చేస్తున్నారని వారు అన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీతోను డీఎస్పీలతోనూ చర్చించి బాధితులకు న్యాయం జరిగేటట్లు చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భరత్, సర్పంచ్ హరికృష్ణ రెడ్డి, సిహెచ్ రమేష్ నాగేంద్ర ఉదయ్ హేమంత్ రెడ్డి చర్చి సంఘ సభ్యులు బాధితులు పాల్గొన్నారు.

## 23న గ్రామసభలను విజయవంతం చేయండి

రామపురం మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు జరిగే గ్రామ సభలను మండలంలో అన్ని గ్రామాలలో విజయవంతం చేయాలని ఎంపీడీవో ఉపాధి హామీ ప్రాజెక్టు అధికారి సూర్యనారాయణ రెడ్డి అన్నారు మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో 23వ తేదీన పంచాయతీరాజ్ శాఖ గ్రామాలలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించే గ్రామ సభ లో ఉపాధి హామీ పనులకు సంబంధించి ఎజెండా అంశాలను చర్చించి ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో చేపట్టే ఉపాధి పనుల గుర్తించి తీర్మానం చేయాలని అన్నారు ఈ గ్రామ సభలకు ప్రజలు హాజరై కూలీల కు కావలసిన పనులను చర్చించాలని ఆయన అన్నారు గ్రామ సభలకు నోడల్ అధికారులు సూపర్వైజర్లుగా వ్యవహరిస్తారని మండల స్పెషల్ ఆఫీసర్లు మండలంలోని అన్ని గ్రామ సభ లను పర్యవేక్షిస్తారని తెలియజేశారు.

## వాహనాలు తనిఖీ చేసిన మండల ఎస్సై

### నిబంధనలు పాటించకపోతే కఠినమైన చర్యలు తప్పవు



సిద్దవటం మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన గ్రామ శివారులో కడప బద్వేల్ రహదారి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం స్థానిక మండల ఎస్సై చిరంజీవి విస్తృత వాహనాలు తనిఖీ చేశారు ఈ సందర్భంగా మండల ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు సంబంధిత పత్రాలు కచ్చితంగా ఉండాలని లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరమని ఆయన అన్నారు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని దానివల్ల ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలియజేశారు ద్విచక్ర వాహనాల్లో వెళ్లేవారు వేగాన్ని తగ్గించాలని సూచించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రాజు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యురాలిని హత్య చేసిన మానవ మృగాలను శిక్షించాలి

### హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : కలకత్తా వైద్యురాలు మౌమితా దేబునాథ్ ను అత్యాచారం,హత్య చేసిన మానవ మృగాలను ఉరితీయాలని హిందూ చైతన్య వేదిక నాయకులు బండి బాలాజీ ఆధ్వర్యంలో పట్టణంలో ఐక్యతా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు. సొసైటీ కాలనీలోని రామాలయం నుండి ఈ ర్యాలీ ప్రారంభమై బెంగళూరు బస్టాండ్ వరకు సాగింది. ఇందులో భాగంగా వైద్యురాలికి న్యాయం చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బండి బాలాజీ మాట్లాడుతూ సభ్యసమాజం అసహ్యించుకునేలా ప్రాణాలు కాపాడే వైద్యురాలిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన దుండగులను కఠినాతికఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ కేసును కేంద్ర ప్రభుత్వం సిబిఐకి అప్పగించిందన్నారు. నిందితులకి త్వరగా శిక్షలు అమలు చేయడం ద్వారా న్యాయవ్యవస్థపై ప్రజలకు మంచి అభిప్రాయం ఏర్పడేలా చేయాలన్నారు. అనంతరం బిజెపి రాజంపేట పార్లమెంట్ మహిళా మోర్చా అధ్యక్షురాలు,ప్రముఖ న్యాయవాది బాలజ్యోతి మాట్లాడుతూ వైద్యురాలి హత్యతో మహిళా లోకం చలించిపోయిందన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పి.భగవాన్,బీజేపీ పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్,జర్మన్ రాజు,ఎం.వేణుగోపాల్,కోసూరి భవాని,బాల సుబ్రహ్మణ్యం మరియు హిందూ చైతన్య వేదిక నాయకులు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భారత్ బంద్ విజయవంతం

### బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య



కడప మేజర్‌న్యూస్ : ఎస్సి వర్గీకరణ కు వ్యతిరేకంగా బహుజన సంఘ ఐక్యవేదిక పిలుపు మేరకు బుధవారం కడప నగరంలోని అంతట బందులో పాల్గొని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేసి భారత్ బంద్ ను విజయవంతం చేసినారని బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల మనకు ఒరిగేదేమీ లేదు ఎస్సీ,ఎస్టీ , బీసీ, మైనారిటీలు కలుపుకొని రాజ్యాధికారం కోసం పోరాడే ప్రయత్నం చేయాలన్నారు. అన్నదమ్ముల్లా ఉన్నటువంటి మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టి విడదీసి పాలించు అనే పద్ధతిని కొంతమంది రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న కుట్ర ఇది అన్నారు. 341 ఆర్టికల్ ప్రకారం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు పూర్తి వ్యతిరేకమన్నారు. ఎస్సీ వర్గీకరణ ముసుగులో క్రిమిలేయర్ అనే పద్ధతి ద్వారా మొత్తంగా రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర పందుతున్నారు. ఈ విషయాన్ని మాదిగ సోదరులు అర్థం చేసుకోవాలని కోరారు. క్రిమిలేరు అనే పద్ధతి ఎస్సీ ఎస్టీలకు వర్తించదని తెలియజేశారు. ఎందుకంటే ఎస్సీ ఎస్టీలు ఇప్పటికీ అనుచితివేతకు మరియు అంటరానితనానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడికుతల శరత్ బాబు, జిల్లా అధ్యక్షులు బత్తల శివ, యూత్ నాయకులు సాగర్, దేవిడ్, బహుజన సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు..

## కలసపాడు మండల సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ నిర్మలాదేవి.



కలసపాడు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కలసపాడు లోని ఎంపీడీవో కార్యాలయం నందు బుదవారం మండల అధ్యక్షులు బోధన బోయిన నిర్మలాదేవి అధ్యక్షతన బుదవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహబూబ్ బీ మాట్లాడుతూ మండలంలోని ప్రజా సమస్యలపై చర్చించారు. అదేవిధంగా మండలంలో ప్రభుత్వం గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు. త్రాగు నీరు, పారిశుద్యం, ,విధులలో మురికి గుంతలు పాఠశాలల వద్ద దేవాలయాల సమీపంలో పరిశుభ్రతకుప్రాధాన్య మివ్వాలని గ్రామాలలో రానున్నవేసవిలో త్రాగు నీరు, మినరల్ వాటర్ ప్లాంట్ ల పునరుద్ధరణ పై మండల అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు విధులు నిర్వర్తిస్తున్న వైద్యాధికారులు, మండల ఉపాధ్యక్షులు అన్నారెడ్డి విజయభాస్కర్ రెడ్డి రాజుపాలెం సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి మండల సర్పంచులు మండల ఎంపిటిసిలు కో ఆప్షన్ మెంబర్, అన్ని శాఖల అధికారులు గ్రామపంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్గీకరణవద్దు ఐకమత్యమే ముద్దు

### మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గున్నంపాటి వెంకటరమణ



ఖాజీపేట మేజర్‌న్యూస్: సుప్రీంకోర్టు తీర్పును పునసమీక్షించాలని కడపజిల్లా ఖాజీపేట మండలం అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గున్నంపాటి.వెంకటరమణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించి నిరసనలు తెలియజేశారు . అనంతరం వారు మాట్లాడుతూ అన్నదమ్ములుగా ఉన్న మాల మాదిగలను రాజకీయ కుట్రలో భాగంగా బి.జె.పి ప్రభుత్వం సుప్రీంకోర్టు ద్వారా కుట్రకు పాల్పడుతుందని అందుకు నిరసనగా భారత్ బంద్ సందర్భంగా ఈరోజు సుప్రీంకోర్టు తీర్పును వెంటనే పునసమీక్షించాలని దళితుల మనోభావాలు దెబ్బతినకుండా కోర్టు వారు గ్రహించాలని తెలియజేస్తూ ఈరోజు నిరసనలు తెలుపుతున్నామని ముందు ముందు దీనిపైన భారీగా ఉద్యమాలు కార్యక్రమాలు ఉంటాయని తెలియజేస్తున్నామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గుర్రం.చెంద్రాయుడు కిషోర్ మండలంలోని పలువురు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్‌గా ముత్యాల రామ గోవింద్ రెడ్డి ఎంపిక

### వై. ఎస్. జగనన్నకు రెడ్యం కృతజ్ఞతలు



ఖాజీపేట మేజర్ న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం, బి. మఠం మండలం జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామ గోవింద్ రెడ్డి ని జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎంపిక ప్రకటన పట్ల వైసిపి నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి అభినందనలు తెలిపారు. రామ గోవింద్ రెడ్డి ని జడ్పీటీసీ చైర్మన్ గా ఎంపిక చేయడం తెలిసి ఫోన్ ద్వారా రామ గోవింద్ రెడ్డి ని రెడ్యం అభినందించారు. అనంతరం స్వగ్రామం దుంపల గట్టులో రెడ్యం మాట్లాడుతూ..రామ గోవింద్ రెడ్డి ని మాజీ ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఎంపిక చేయడం పట్ల రెడ్యం కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి కడప జిల్లా లో రామ గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పదంలో నడుస్తుందన్న ధీమా ను రెడ్యం వ్యక్త పరిచారు.

## నూతన తహసిల్దారును సత్కరించిన టీడీపీ నాయకులు



తొండూరు మేజర్‌న్యూస్ : తొండూరు తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన బి రామచంద్రుడు ని మండలంలోని ఇనగలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మొరంరెడ్డి సమరసింహారెడ్డి,హరికిషోర్ రెడ్డిలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అనుగుణంగా ప్రజలకు సులువుగా పనులు అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ని కోరగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించాలని ఆయనను కోరారు. ప్రజలకు సులువుగా పనులు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని,ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మరియు వీలైనంత త్వరగతిన పనులు పూర్తి చేస్తామని తహసిల్దార్ తెలిపార్ను కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పి రామకృష్ణారెడ్డి సీనియర్ అసిస్టెంట్ కుమారి ఇనగలూరు విఆర్ఓ ప్రసాదు కంప్యూటర్ ఆపరేటర్ దివాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనంగా కలసపాడులో సత్యం ప్లే వుడ్ & ఎలక్ట్రికల్ & పెయింటింగ్ షాపు ప్రారంభం



కలసపాడు: మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కలసపాడు లో నూతనంగా ఏర్పాటుచేసిన సీనియర్ రిపోర్టర్ సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "న్యూ పెయింటింగ్ షాప్" ను కలసపాడులో బుధవారం ఉదయం, తెలుగు దేశం పార్టీ నియోకవర్గ నాయకులు కలసపాడు మండల ఇన్చార్జి సాధనకారి రంతూ టీడీపి నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య కోలాహలంగా.. ప్లే వుడ్ ఎలక్ట్రికల్ పెయింటింగ్ షాప్‌ను, ప్రారంభించారు. అనంతరం టీడీపి నేత మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంతూ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత స్వశక్తితో ఆర్థిక అసమానతలను రూపు మాపెందుకు ఇలాంటి విషయాల్లో యువత ముందుకు వచ్చి మరెందరికో మార్గదర్శకులు కావాలని కోరుకుంటూన్నానని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా యువనేతలు ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నారాయణరెడ్డి, తెల్లవాడు రోసిరెడ్డి, డీలర్ భద్రయ్య మండల తెలుగు యువత అధ్యక్షుడు కల్లూరి దుగ్గిరెడ్డి దిగువ పల్లె పల్లె ఉమేష్ రెడ్డి కలసపాడు సుజన్ సింగరాయపల్లి ఆటో సుబ్బు రమేష్ జేమ్స్ టిడిపి నాయకులు కార్యకర్తలు. బంధువులు ఫ్రెండ్స్ పాల్గొన్నారు

# వైద్యురాలను చంపిన వారిని కఠినంగా శిక్షించాలని

## సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : వెస్ట్ బెంగాల్ కలకత్తా నగరం ఆర్ జి కార్ హాస్పిటల్ లో వైధ్యురాలు పై హత్యాచారం చేసి, హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శి దాసరి విజయ్, డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి స్థానిక ఏవో తిరుపతయ్య కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారికి వివరిస్తూ ఓ మహిళా వైద్యురాలపై దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కఠినంగా శిక్షించాల్సినటువంటి బెంగాల్లో ప్రభుత్వం సరైన సమయంలో స్పందించకపోవడం దారుణమని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల మహిళా జూనియర్ డాక్టర్ మౌమిత దేబనాథ్ విధులలో ఉన్న సమయంలో కొంతమంది దుండగులు అత్యాచారానికి పాల్పడి హత్య చెయ్యటం యావత్తు ఈ సంఘటన దేశ వ్యాప్తంగా తీవ్రంగా కలిచివేసిందని, ఈ ఘటన జరిగి పది రోజులు కావస్తున్నప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంఘటన పైన నిందితులను పట్టుకోవటంలో స్పందించటం లేదని, ఇప్పటికైనా ఈ సంఘటన పైన కేంద్ర ప్రభుత్వం సిబీఐ ద్వారా త్వరగతిగా విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నైతిక బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చెయ్యాలని, ఈ సంఘటన మీద బాధ్యత వహించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ నిజ నిజాలను బయటికి రాకుండా త్రుంగలోకి త్రొక్కి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగా సీఎం మమతాబెనర్జీ సంఘటనను పక్కదారి పట్టించేందుకే ఆమె ఆందోళనకు దిగుతుందన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ముందస్తుగా పోలీసు వ్యవస్థను అప్రమత్తం చేసి విద్యార్థిని,మహిళా, విద్యా సంస్థలు దగ్గర ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు, మహిళలు పని చేసే సంస్థలలో ప్రత్యేకమైన రక్షణ కల్పిస్తూ చట్టాన్ని తీసుకురావాలన్నారు. గౌరవ సుప్రీంకోర్టు సుమోటాగా స్వీకరించి 22వ తేదీ లోపు వివరాలు ఇవ్వాలని పదిమంది డాక్టర్స్ ను నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల అయినప్పటికీ మహిళలను చిన్నచూపు చూడడం దుర్మార్గమని తెలిపారు. మహిళలపై దాడులు, దౌర్జన్యాలు హత్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కలకత్తా జూనియర్ మహిళా డాక్టర్ వారి కుటుంబానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలబడి అన్ని విధాలుగా ఆదుకోవాలని, తక్షణమే నిందితులను పట్టుకొని వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షుడు జి ఏసు దాసు, సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు ఏ వినయ్ కుమార్, సిఐటియు మున్సిపల్ యూనియన్ వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు .నాగన్న , ఎస్.శేఖర్ , శివన్న , లక్ష్మి, సరళ, జయ లక్ష్మి ,సుగుణమ్మ, పుల్లమ్మ, లక్ష్మి,మరియమ్మ, విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలపడం జరిగింది.

## వర్గీకరణ వద్దు ఐకమత్యమే ముద్దు

### ముత్యాల ప్రసాద్ రావు,



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :సుప్రీంకోర్టు తీర్పును పున:సమీక్షించాలని కడప జిల్లా పోరుమామిళ్ల మండలం అంబేద్కర్ సర్కిల్ లో అంబేద్కర్ సేన రాష్ట్ర సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అన్నదమ్ముల్లాగా ఉన్న మాల మాదిగల లను రాజకీయ కుట్రలో భాగంగా బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టు ద్వారా కుట్రకు పాల్పడిందన్నారు. అందుకు నిరసనగా భారత్ బంద్ సందర్భంగా బుధవారం పోరుమామిళ్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద సుప్రీంకోర్టు తీర్పును వెంటనే పున: సమీక్షించాలని, దళితుల మనోభావాలు దెబ్బతినకుండా కోర్టు వారు గ్రహించాలని తెలియజేస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ముందు ముందు దీనిపైన భారీగా ఉద్యమాలు కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు. ఎం చెంద్రాయుడు. కడుగు బాబు. కే విజయరాములు, రిటైర్డ్ టీచర్. ఎం రాజేష్. చాటకుండు సురేష్. పి నాగరాజు. కిరణ్. ఏ ప్రసాద్, సి జయన్న, మూరబాబు తదితరులు పాల్గొన్నారు.

## తనను దూషించి, గాయపరిచిన ఎస్సై, ఏఎస్ఐ పోలీసులపై చర్యలు తీసుకోవాలి




ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్: తనను అన్యాయంగా దూషించి, గాయపరచిన కల్లమల్ల ఎస్సై తిమోతి, ఏఎస్సై రమణలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్టీపీపీ జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ ఎ.అంకన్న పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు, తన భార్య ప్రియాంకకు మధ్య విభేదాలు ఉన్నాయన్నారు. అయితే తన భార్య ఫిర్యాదు పై స్పందించిన ఎస్సై, ఏఎస్సైలు స్టేషన్కు పిలిపించి బూతులు తిట్టి దారుణంగా కొట్టారన్నారు. దీంతో కాలు చిటికెన వేలుఎముక విరిగిందన్నారు. తాను ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారు తమను బెదిరిస్తున్నారన్నారు. స్టేషన్ కు వచ్చిన తన సోదరుడు, అతని భార్యను అసభ్య పదజాలంతో దూషించి అక్కడన ఉంచి బయటకు పంపారన్నారు. ఉద్యోగి అని కూడా చూడకుండా తనను గాయపరచిన ఎస్సై, ఏఎస్సైలపై చర్యలు తీసుకోవాలని ఎస్పీని కలవనున్నట్లు తెలిపారు. సమావేశంలో కుటుంబ సభ్యులు మేరీ సుజి, ఏసన్న పాల్గొన్నారు.

## బంద్ ప్రశాంతం : సాత్రి లక్ష్మయ్య



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: భారత్ బంద్ ప్రశాంతంగా బుధవారం జరిగింది. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సాత్రి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బందుకు పిలుపునిచ్చాడు. ఎస్సీ వర్గీకరణ చట్టానికి వ్యతిరేకంగా సాత్రి లక్ష్మయ్య ప్రైవేట్ పాఠశాలలు కాలేజీలకు సంబంధించి బందుకు పిలుపునిచ్చారు. ఎస్సీలలో 59 కులాలు ఉన్నాయని మాలలు మాదిగలు అన్ని కులాలవారు సమాన అవకాశాలు పొందవచ్చని సాత్రి లక్ష్మయ్య అన్నారు. లేనిపోని అపోహల నుండి మాదిగలు బయటికి రావాలని సాత్రి లక్ష్మ య్య పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజలకు, పాల్గొన్న కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# వివాహ వేడుకలో వైఎస్సార్సీపీ నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న విజయ్ గార్డెన్స్ నందు వైఎస్సార్సీపీ నాయకులు సుంకర వెంకటసుబ్బయ్య కుమారుడు గంగాధర్ రేవతి ల వివాహానికి వైఎస్సార్సీపీ మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి మరియు తొండూరు మండల ఇంఛార్జి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు.కార్యక్రమం లో మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప,వైఎస్ జగన్ వ్యక్తిగత కార్యదర్శి రవి, ఎంపి వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవ రెడ్డి, జే సి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి,లింగాల మండల నాయకులు బాబు రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట సుబ్బయ్య, కో ఆప్షన్ చంద్రమౌళి , సుంకర రవి తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా బిజెపి సెక్రటరీగా అరకటవేముల హరి నారాయణ నియామకం



ప్రొద్దుటూరు. మేజర్ న్యూస్: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, బిజెపి కడప జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డి సమక్షంలో అరకటవేముల హరి నారాయణ బీజేపీ జిల్లా సెక్రటరీ గా నియమింపడం జరిగింది. ఈ సందర్భంగా అరకటవేముల హరి నారాయణగారు మాట్లాడుతూ కడప జిల్లా బిజెపి సెక్రటరీగా నన్ను నియమించినందుకు గాను సగర్వంగా ఉందని, జిల్లాలో బిజెపి పార్టీని విస్తృతం చేయడానికి అహర్నిశలు పార్టీ కోసం నా వంతు పోరాడుతానని, బిజెపి సిద్ధాంతాలు అందరికీ తెలియజేసి అవినీతి రహిత సమాజం కోసం పాటుపడతానని వారు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పినట్లు ఏకాత్మక మానవవాద సైద్ధాంతిక పునాదాలపై ఏర్పడి, దేశ నిర్మాణంలో సమర్పిత భావంతో అంకుటిత దీక్షతో కృషి చేస్తూ దేశానికి పునరవైభవం తీసుకొచ్చి భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే లక్ష్యంగా ఏర్పడిన భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా తాను నియామకమైనందుకు వారు హర్షాన్ని వ్యక్తం చేశారు.

## గ్రామ సభల ద్వారా పనులు గుర్తింపు

## ఎంపిడిఓ షాకీర్ అలీ ఖాన్

రాజుపాళెం,మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే పనులు గుర్తించేందుకు ఈనెల 23న శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతిల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బి. షాకీర్అలీ ఖాన్ తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రజలు,రైతులకు అవసరమైన పనులు గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ పనులను ఉపాధి హామీ పథకం కూలి ద్వారా నిర్వహిస్తామన్నారు. గ్రామ సభలకు సర్పంచులు,వార్డు మెంబర్లు,ఎంపీటీసీ సభ్యులు,ప్రజలు హాజరు కావాలన్నారు.వారు తెలిపిన పనులను గుర్తించి గ్రామసభలో ఆమోదించడం జరుగుతుందన్నారు

## 24 మద్యం బాటిళ్లు స్వాధీనం



రాజుపాళెం,మేజర్ న్యూస్: మండలంలోనివెల్లాల గ్రామానికి చెందిన మేకల శాంతయ్య అనే వ్యక్తి వద్ద నుండి బుధవారం 24 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కే వెంకటరమణ తెలిపారు. అక్రమంగా మద్యంబాటిళ్లను విక్రయిస్తున్నాడని సమాచారం తెలుసుకుని పట్టుకోవడం జరిగిందన్నారు.ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు

# లాభాపేక్ష లేకుండా వినియోగదారులకు ఇసుక సరఫరా

## జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప, మేజర్ న్యూస్: ఎటువంటి లాభాపేక్ష లేకుండా వినియోగదారులకు డిపోల ద్వారా ఇసుకను సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. బుధవారం రాత్రి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. జేసీ అదితి సింగ్ తో కలిసి.. కలెక్టర్ శివశంకర్ లోతేటి మైన్స్, ఇరిగేషన్, రవాణాశాఖ అధికారులతో జిల్లాలో ఇసుక సరఫరా విధానం అమలుపై.. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాలనీ, స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న ఇసుక రేట్స్ ను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉచిత ఇసుక పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం.. ఇసుక నిర్వహణ చార్జీలను మాత్రమే తీసుకుంటోందని, ప్రజలపై ఎలాంటి పన్ను భారం మోపడం లేదన్నారు.ప్రభుత్వం టన్ను ఇసుక ధరను ఒక్కో రీచ్ పరిధిలోని స్టాక్ పాయింట్ కు ఒక్కో ధరను నిర్ణయించిందన్నారు. ఇసుక కావలసిన వారు ఆయా స్టాకు పాయింట్లతో పాటు.. సచివాలయాల వద్ద కూడా నిర్ణీత సమయంలో ఇసుక ట్రాన్సిస్ట్ ఫారంలో వివరాలతో పాటు తమ ఆధార్ నంబరు నమోదు చేయించి ఇసుకను బుక్ చేసుకోవచ్చన్నారు. ఈ వర్షాకాలం పూర్తవగానే.. జిల్లాలోని అన్ని స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి కొరత లేకుండా సులభతరంగా ఇసుక రవాణా జరిగేందుకు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఇసుక రీచులను సంబందిత అధికారులు తరచుగా పరిశీలించాలన్నారు. ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రవాణాలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ప్రజలకు పారదర్శకంగా అందించాలన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద రవాణా చార్జీలు ఎక్కువగా లేకుండా అందరికీ సులభతరంగా ఉండేలా చూడాలన్నారు. నూతన ఇసుక విధానం ప్రకారం నిర్దేశించిన నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైన్స్ డిడి రవిచంద్ర, ఇరిగేషన్ ఈఈ వెంకట్రామయ్య, డీఈ వెంకట రమణ, డిటీసీ మీరా ప్రసాద్, శాండ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ విమలమ్మ సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ తరగతులు ప్రారంభోత్సవం



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్న్యూస్ : ఈరోజు స్థానిక పాలిటెక్నిక్ కళాశాల రాయచోటి నందు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ తరగతులను మూడు రోజులు పాటు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీ. సూరి బాబు %స్త్రుఖతీబ% విచ్చేసి మాట్లాడుతూ ఈ శిక్షణలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారవడానికి కావలసినటువంటి మెలకువలు, వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు గురించి అలాగే మహిళలు వ్యాపారంలో రాణించటానికి కావలసినటువంటి వివిధ రకాల అనుమతులు గురించి తెలియజేశారు. అనంతరం శ్రీ. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ. శివ శంకర్ గారు వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో మార్కెట్లో డిమాండ్ ఉన్నటువంటి వ్యాపార అవకాశాల గురించి అలాగే ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, మార్కెట్ మెలకువలు, నిర్వహణ శక్తి సామర్థ్యం గురించి, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపారంలో పాటించవలసినటువంటి నియమ నిబంధనలు గురించి అలాగే ఉత్పత్తి సామర్థ్యము, సేల్స్ మార్కెటింగ్ పై పూర్తి సమాచారాన్ని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి లిబి.హరికృష్ణ ,మాట్లాడుతూ ఈ సంవత్సరం గాను, అని రెండు ప్రోగ్రామ్లను ఐ ఎల్ ఓ, ఏపీ ఎస్ ఎస్ డి సి, ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల వారి సహకారంతో జిల్లాలో ఉన్నటువంటి చదువుకొని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ మహిళలకి మూడు రోజులు పాటు ఔత్సాహిక వ్యాపారవేతకు కావలసినటువంటి సూచనలు సలహాలు అలాగే వివిధ రకాల డిపార్ట్మెంట్ల నుంచి ముఖ్యంగా జిల్లా పరిశ్రమల కేంద్రం, పరిశ్రమల అనుమతులకు సంబంధించి, అలాగే బ్యాంకింగ్ రంగం సంబంధించి, స్టాండ్ అప్ ఇండియా ముద్ర లోన్స్, పీఎంఈజీపి లోన్స్, ఇతర ఎస్ ఎస్ జి లోన్ సంబంధించి మెప్మా డిపార్ట్మెంట్ వారు అలాగే డిఆర్డిఏ డిపార్ట్మెంట్ వారు సహాయ సహకారాలతో ఈ మూడు రోజుల్లో శిక్షణ పొందుతున్నటువంటి మహిళలకు పూర్తి అవగాహన కల్పించి శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్ తో పాటు బ్యాంకు రుణ సౌకర్యం కూడా కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకొని వారిని ఔత్సాహికవ్యాపారవేత్తలుగా తయారు చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన మహిళలు 30 మంది పాల్గొనడం జరిగినది, అలాగే ఐ ఎల్ వో మాస్టర్ ట్రైనర్, సునేషు మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## సీఐ ఆర్.మోహన్ను సత్కరించిన మైనార్టీ నాయకులు

ఖాజీపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేటలోని రాష్ట్ర మైనారిటీ నాయకులు సిద్ధారం కదిరుల్ల మైనార్టీ నాయకులతో కలిసి బుధవారం రోజున నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.మోహన్ ను మర్యాదపూర్వకముగా కలిసి శాలువా కప్పి పూలమాలల తో సత్కరించారు ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు జాఫర్, రాజధాని ఖలీల్, అబ్దుల్లా, కౌశిక్ పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

